ఆరోగ్యమస్తు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలోకి మరో పౌష్టికాహారం వచ్చి చేరింది. విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ధ్యేయంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్న జగన్ సర్కార్.. మరో అడుగు ముందుకు వేసి రాగిజావ పంపిణీకి మంగళవారం శ్రీకారం చుట్టింది. ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం నివారణకు ప్రతీ మంగళ, గురు, శనివారాల్లో ఉదయం పూట బెల్లంతో కూడిన రాగిమాల్ట్ (అంబలి) అందిస్తుండడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. – సాక్షి నెట్‌వర్క్


హిరమండలం: సవరసార్లంగి పాఠశాలలో రాగిజావను చూపిస్తున్న విద్యార్థులు


సారవకోట: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో రాగి మాల్ట్ పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ జి.రామారావు


కొత్తూరు: కుంటిభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాలలో రాగి జావను అందజేస్తున్న జెడ్పీటీసీ కామక భాగ్యవతి


ఆమదాలవలస: కృష్ణాపురంలో రాగిజావ పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి సమన్వయకర్త కె.శేషగిరిశాస్త్రి


పోలాకి: మబగాంలో జెడ్పీ హెచ్ఎస్‌లో రాగిమాల్ట్ పంపిణీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ


సరుబుజ్జిలి: రాగిజావ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు


బూర్జ: ఓ.వి.పేట జెడ్పీ హైస్కూల్‌లో రాగిజావ పంపిణీ చేస్తున్న సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, వైస్ ఎంపీపీ బడుమూరు సూర్యారావు


మెళియాపుట్టి: చాపరలో రాగి జావ పంపిణీ చేస్తున్న హెచ్ఎం కుమార స్వామి


పాతపట్నం: ప్రహరాజపాలెంలో రాగి జావ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు పనకు మోహన్


నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్లాసులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ


జలుమూరు: తిమడాంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న డిప్యూటీ ఈఓ తిరుమల చైతన్య


ఆమదాలవలస రూరల్: తొగరాంలో రాగిజావ పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు


ఎల్.ఎన్.పేట: కొమ్మువలసలో రాగిజావ పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి

షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేత శ్రీకాకుళం

నరసన్నపేట: స్థానిక జీసీ హోమ్‌లో గత నాలుగు రోజులుగా నరసన్నపేట శ్రీమిత్రా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గనగళ్ల జగదీష్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలుగా శ్రీకాకుళం స్టేడియం టీమ్ సభ్యులు సాయి, మనోహర్ నిలిచారు. సీనియర్ విభాగంలో నరసన్నపేటకు చెందిన యు.కేశవరావు, బి.చందు విన్నర్స్‌గా, నరసన్నపేట సీఎంబీఏ టీమ్ సభ్యులు శివ, దినేష్, రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాన దాలినాయుడు ట్రోఫీ అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లు సోమవారం రాత్రి నిర్వహించారు. 50 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.


విజేతలతో సర్పంచ్ శంకర్, తదితరులు

ఉపాధి పనులపై ప్రజావేదిక

పొందూరు: మండల కేంద్రంలో ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ (ప్రజావేదిక) మంగళవారం నిర్వహించారు. 29 పంచాయతీల పరిధిలో 2021–22 సంవత్సరానికి ఉపాధి హామీ పనులు, సామాజిక పింఛన్లు, తదితర వాటిపై గ్రామాల్లో చేసిన ఆడిట్ ఆధారంగా డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి నిధులతో మండలంలో 469 పనులకు మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.17,5,440, వేతనాల కింద రూ.76,92,129 ఖర్చు చేశారు. 53 పీఆర్ పనులకు రూ.1,86,38,316, ఏడు ఏపీడబ్ల్యూఐడీసీ పనులకు రూ.19,47,507, రెండు ఆర్‌డబ్ల్యూఎస్ పనులకు రూ.46,429, మూడు సామాజిక అటవీ పనులకు రూ.1,85,326 వెచ్చించామని చెప్పారు. దళ్లిపేటలో మృతి చెందిన వ్యక్తి ఖాతాకు రెండు పనిదినాలు వేతనం జమకావడంపై సంబంధిత కంప్యూటర్ ఆపరేటర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న ఆరు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, ఎంపీడీఓ హరిహరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి అస్వస్థత

మెళియాపుట్టి: మండలంలోని పెద్దమడి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మామిడిగుడ్డి గ్రామానికి చెందిన ఓ విద్యార్థి పెద్దమడిలో 6వ తరగతి చదువుతుంది. సోమవారం మాత్రలు మింగి తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే ఉపాధ్యాయ సిబ్బంది పాతపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందిన అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. క్షణికావేశంలోనే ఈ పని చేసి ఉండొచ్చని పలువురు చెబుతున్నారు. దీనికి సంబంధించి పూర్తివివరాలు తెలియరావాల్సి ఉంది.

11 మంది జూదరుల అరెస్టు

సారవకోట: మండల కేంద్రంలోని మామిడి తోటలో మంగళవారం జూదం ఆడుతుండగా 11 మంది పట్టుబడినట్లు ఎస్ఐ అప్పారావు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.11,690 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

12 మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్ట్

మెళియాపుట్టి: మండలంలోని పట్టుపురం గ్రామానికి చెందిన సాప దీనబంధు వద్ద 12 బాటిల్లు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ టి.రాజేష్ మంగళవారం తెలిపారు. పాన్‌షాప్ నిర్వహిస్తూ.. గతకొంత కాలంగా ఒడిశా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పట్టుకున్నట్లు చెప్పారు.

కార్యదర్శులపై ఫిర్యాదు

మెళియాపుట్టి: మండల కేంద్రంలో ప్రస్తుతం కార్యదర్శిగా పని చేస్తున్న లక్ష్మణరేఖ, ఇంతకుముందు పనిచేసిన నల్లాన రమేష్ గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసి, ఇష్టానురీతిలో వ్యవహరించారని వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీపీ మాడుగుల రామారావు, సర్పంచ్ తనయుడు రేఖాన వాసు ఆరోపించారు. ఎంపీడీఓ చంద్రకుమారిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో పనిచేసిన కార్యదర్శి.. నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్.టి.ఐ ద్వారా సమాచారం అడిగినా పూర్తిస్థాయి వివరాలు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత కార్యదర్శి ఇష్టానురీతిలో వ్యవహరిస్తూ.. ఆమెకు నచ్చిన వారికే ఎన్‌ఓసీలు, ఇతరత్రా పత్రాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇంటి పన్నుల వసూలులో అశ్రద్ధ వహిస్తున్నారని, బిల్డింగ్ అప్రూవల్ విషయంలో, పంచాయతీ సమావేశాల నిర్వహణలో సర్పంచ్‌కు సమాచారం ఇవ్వడం లేదన్నారు. ప్రతీరోజు మధ్యాహ్నం 3 గంటలకే విధులు ముగిస్తూ వెళ్లిపోతున్నారన్నారు. ఆడిట్ నిర్వహించి నిజాలు తేల్చాలని కోరారు.

అందరికీ శుభాలు కలగాలి


రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: శుభకృత్ నామ సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆకాంక్షించారు. తన క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కొత్తూరు: గొట్టిపల్లి పంచాయతీ పరిధి గేసరిగూడలో బహుళ ప్రయోజనాల సామాజిక భవనంలో ఎస్.భాస్కరరావు అక్రమంగా నిల్వ ఉంచిన 8 క్వింటాళ్ల బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. సివిల్ సప్లయ్ డీటీ రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూ.30,400 విలువ చేసే 8 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.గోవిందరావు తెలిపారు.